క్లుప్తంగా

సామూహిక అక్షరాభ్యాసం



నల్లబెల్లి : మండలంలోని మేడపల్లి శివారు లక్ష్మితండా అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లావుడ్యా తిరుపతితో కలిసి మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాలోత్ అంజమ్మ, ఉప సర్పంచ్ పూజారి మమత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల దేవి, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఏఎన్‌ఎం రేణుక పాల్గొన్నారు.

దాడి చేయడం సరికాదు

చెన్నారావుపేట : భూపాలపల్లి జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై మంగళవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని లింగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే అక్కడి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన అనుచరులతో రేవంత్‌రెడ్డిపై కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేయడం సిగ్గుచేటన్నారు.

చర్య తీసుకోవాలి

వరంగల్ (పర్వతగిరి) : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేసిన దుండగులను అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. పీసీసీ అధ్యక్షుడు పాదయాత్ర నిర్వహిస్తుంటే ప్రజాదరణను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులకు ప్రజల నుంచి గుణపాఠం తప్పదన్నారు.

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం


జె.యాకూబ్, అధ్యక్షుడు


నర్సింహ, ప్రధానకార్యదర్శి

చెన్నారావుపేట : ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకుడు బానోత్ వెంకన్ననాయక్ ఆదేశాల మేరకు బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాటోత్ యాకూబ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ నర్సింహ, ఉపాధ్యక్షులుగా జాటోత్ అనిల్ నాయక్, కోశాధికారిగా గుగులోత్ అభిరామ్ నాయక్, జాయింట్ సెక్రటరీగా బానోత్ రాము, ఈసీ సభ్యులుగా బానోత్ జీవన్ లను ఎన్నుకున్నారు.

వాహనదారుల మధ్య గొడవ

ఖానాపురం : ఇరువురు వాహనదారుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న సంఘటన మండలంలోని బుధరావుపేట శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట నుంచి నలుగురు కారులో, మంగళవారిపేటకు చెందిన ద్విచక్ర వాహనదారుడు ఖానాపురం నుంచి మంగళవారిపేటకు వెళ్తున్నారు. ఈ క్రమంలో బుధరావుపేట శివారులోని బ్రిడ్జి వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. దీంతో వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనదారుడి వద్ద ఉన్న మద్యం బాటిళ్లు ధ్వంసమయ్యాయి. జాతీయ రహదారిపై ఘర్షణ పెరగడంతో సమాచారం అందుకున్న పోలీసులు వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

సైన్స్ డే వేడుకలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకల్లో భాగంగా విజ్ఞాన శాస్త్ర ఎగ్జిబిట్లను ఘనంగా ఆవిష్కరించారు. బుధవారం విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సర్పంచ్ మండల రవీందర్ ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన 46 రకాల ఎగ్జిబిట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొర్ర సారయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత



చెన్నారావుపేట : పేదరికమనే యుద్ధానికి చదువే ఆయుధం అని లీడ్ లైబ్రరీ ఫౌండేషన్ అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని హైస్కూల్‌లో రవికుమార్‌తో పాటు శిల్ప జగదీష్, ములుక సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రజిని, ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, అనుపమ, నిర్మలదేవి, విజయలక్ష్మీ, సరోజ, సీఆర్‌పీ సంపత్‌లు ఉన్నారు.

శిథిలావస్థలో జీపీ భవనం


పెచ్చులూడుతున్న దృశ్యం

- భయపడుతున్న పాలకవర్గం, అధికారులు, ప్రజలు
- వర్షం వస్తే తడుస్తున్న రికార్డులు, సామగ్రి



శిథిలావస్థకు చేరిన ఇటుకాలపల్లి జీపీ భవనం

నర్సంపేట రూరల్ : ఏన్నో ఏళ్ల క్రితం నిర్మించిన గ్రామపంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. స్లాబ్ పెచ్చులూడి పడుతోంది. దీంతో జీపీ భవనం వద్దకు రావాలంటే ప్రజలు, అధికారులు, పాలకవర్గం జంకుతున్నారు. చిన్నపాటి వర్షానికి భవనమంతా కురుస్తుండడంతో రికార్డులను, సామగ్రిని భద్రపర్చడం కష్టంగా మారుతోంది.

నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామ పంచాయతీ భవనం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలంలో దాదాపు 50 ఏళ్ల క్రితం మూడు గదులతో నిర్మించారు. అయితే ఇటుకాలపల్లి గ్రామానికి యూనాని ఆస్పత్రి మంజూరు కావడంతో గ్రామపంచాయతీకి చెందిన ఒక గదిని కేటాయించారు. అయితే ఇప్పుడు ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో స్లాబ్ పెచ్చులూడి పడడంతో ప్రజలు, పాలకవర్గం, అధికారులు భయందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా యూనాని ఆస్పత్రి వచ్చే రోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పాటి వర్షానికే స్లాబ్ మొత్తం నిమ్మిస్తూ చుక్కలు చుక్కలు ఊరుస్తూ ఉంటుంది. దీంతో జీపీలో ఉన్న రికార్డులు, యూనాని ఆస్పత్రిలో ఉన్న రికార్డులు, మందులు తడిచిపోతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

స్థలం లేకపోవడంతో నిర్మించలేదు



ఇటుకాలపల్లి పాత గ్రామపంచాయతీని ప్రభుత్వ పాఠశాల స్థలంలో నిర్మించారు. అందులోనే యూనాని ఆస్పత్రిని ఏర్పాటుచేశారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 2016-17 సంవత్సరంలోనే రూ.13లక్షలతో నూతన భవనాన్ని మంజూరు చేశారు. స్థలం లేకపోవడంతో ఆ భవనం రద్దయింది. జీపీ భవనం కోసం స్థలం కేటాయించాలని పాలకవర్గాన్ని కోరాము. పాలకవర్గం స్థలం చూపిస్తే భవనం నిర్మాణానికి నిధులు మళ్లీ మంజూరు చేయిస్తాం.

- సునీల్‌కుమార్ రాజ్, ఎంపీఓ, నర్సంపేట

ప్రభుత్వ భూమిని కాపాడాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరిలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా సమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ బన్సిలాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగం స్పందించి వెంటనే ప్రభుత్వ భూమికి సర్వే నిర్వహించాలన్నారు. హద్దులు ఏర్పాటు చేసి గుడిసెలు వేసుకున్న పేదలకు జీఓ నంబర్ 58 ప్రకారం పట్టాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. 289 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి అన్యాక్రంతం అవుతుందని కొంత మంది వ్యక్తులు ఆ భూమిని కాజేయడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడటం కోసం పేదలు గుడిసెలు వేస్తే పోలీసుల చేత వాటిని తొలగించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూమిని వెలికి తీయకుండా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఎందరో నిరుపేదలు ఇళ్లు కట్టుకోవడానికి భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన వారిని గుర్తించి ఇంటి స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, మండల కార్యదర్శి మొగులోజు శారద, మాదారం కేశవులు, నూనె మల్లికాంబ, స్వామి, రవి, శ్రీను, తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందజేస్తున్న రవీందర్‌రెడ్డి దంపతులు

గీసుకొండ : మండలంలోని ప్రసిద్ధ కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ఆలయ పునరుద్ధరణ కమిటీ మాజీ చైర్మన్ విరాటి రవీందర్‌రెడ్డి- స్వర్ణ దంపతులు విరాళం అందజేశారు. లక్ష్మీనర్సింహస్వామి రథశాలపై నిర్మించే శాలహారం కోసం రూ.25 వేల విరాళాన్ని ఆలయ రాజగోపురం నిర్మాణ కర్త కోనె వెంకటగిరికి బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చక్రవర్తుల శ్రీనివాస చార్యులు, రామాచార్యులు, విష్ణు, వేణుగోపాలచారి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గడ్డమీది కుమారస్వామి, ఈఓ శేషగిరి, విశ్వనాథపురం, సర్పంచ్ అంకాతి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు ఆదర్శం

దామెర : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శమని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్‌లో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, కంటి వెలుగు శిబిరం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధి పనులతో పాటు ప్రజాసంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ కంటి సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. అంతర్గత రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.

బీఆర్‌ఎస్ పార్టీకి బుద్ధి చెబుదాం

బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి

దుగ్గొండి : ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ విజయోత్సవ సభ మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయడానికే శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా స్పందన చూస్తుంటే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీకి అధికారం కట్టబెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతు ప్రభుత్వం అని చెబుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో రైతుపై రూ. 1.52లక్షల అప్పు భారం మోపాడన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్రం ఇచ్చిన నిధులతోనేనని ఆయన అన్నారు. ఈ సభలో వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, జాటోత్ సంతోష్‌నాయక్, మోకిడె ప్రభాకర్, రేసు శ్రీనివాస్, పెంచాల సతీష్, చిలువేరు రజినీభారతి, తక్కల్లపల్లి ఉమాదేవి, వివిధ గ్రామాల శక్తి కేంద్రాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం


నల్లబెల్లి: సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న స్వప్న


నెక్కొండ: పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ రమేష్

నెక్కొండ : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు. నెక్కొండలోని ఎమ్మార్సీ భవనం నుంచి బీసీ కాలనీ వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది కేవలం నెక్కొండ పట్టణానికి సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ ఎంపీటీసీ-1 ఈదునూరి కరీష్మా, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు సంగని సూరయ్య, కొణిజేటి భిక్షపతి, ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రం, నాయకులు చెన్నకేశవులు, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఈదునూరి యాకయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వంద శాతం సీసీరోడ్లు నిర్మిస్తాం: పెద్ది స్వప్న

నల్లబెల్లి : అభివృద్ధిలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వంద శాతం సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేస్తామని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. ఈ మేరకు మండలంలోని నాగరాజుపల్లిలో రూ.50 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఊడుగుల సునీతతో కలిసి ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలతో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గందె శ్రీలత, నాయకులు ముత్యాల సాంబయ్య, వెంకటేష్, అనంతరెడ్డి, కిషోర్, కొంరెల్లి, రాజు, సంపత్ రెడ్డి, రాజాలు తదితరులు పాల్గొన్నారు.


సంగెం: వీఆర్‌ఎన్ తండాలో..

సీసీరోడ్డు పనులు ప్రారంభం

సంగెం : మండలంలోని వీఆర్‌ఎన్ తండాలో ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ.20లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ హాయంలోనే రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుగులోత్ బిచ్చానాయక్, కక్కెర్ల కుమారస్వామి, ఎంపీటీసీ గుగులోత్ వీరమ్మ, నాయకులు వీరన్న, జలందర్, గోపీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నర్సంపేట : నర్సంపేటలోని 9వ వార్డుకు చెందిన గండు బుచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బత్తిని రాజేందర్, వేముల సాంబయ్యగౌడ్, బానోత్ లక్ష్మణ్‌నాయక్, కొలువుల వెంకటేశ్వర్లు, చెన్నారపు మహేందర్, గొర్రె నవీన్, చేరాలు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


నర్సంపేట: పరామర్శిస్తున్న దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట : బీఆర్‌ఎస్ నాయకుడు, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్ తండ్రి సమ్మయ్య (72) మంగళవారం రాత్రి మృతిచెందాడు. కాగా సమ్మయ్య మృతదేహంపై జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నూతుల రాంరెడ్డి, కంది కృష్ణచైతన్యరెడ్డి, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

నిర్భయంగా పరీక్షలు రాయాలి


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

చెన్నారావుపేట : పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా నిర్భయంగా రాయాలని ఎంఈఓ రత్నమాల అన్నారు. ఈ మేరకు మండలంలోని సిద్ధార్థ హైస్కూల్, గుడ్ షఫర్డ్ పాఠశాలలో బుధవారం రత్నమాల ఆధ్వర్యంలో మండల ఇంటర్నల్ టీం పదో తరగతి విద్యార్థుల మార్కుల ఫార్మటివ్, కో కరికులర్ రికార్డులను పరిశీలించారు. ఈ నెల 8 వరకు ఇంటర్నల్ మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరెన్స్, పాపమ్మ, సభ్యులు రవి, జగన్‌మోహన్, ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, సంతోష్ కుమార్, రవీందర్, హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, జోసెఫ్, జగదీష్, రమేష్, రవీందర్, విష్ణు, చారి ప్రదీప్, రోజా, వేణు, భద్రు, సీఆర్‌పీలు సంపత్, స్వామి ఉన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

నర్సంపేట : మున్సిపల్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి.మాషిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఓంకార్ భవన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాషిక్ మాట్లాడుతూ.. మున్సిపల్ పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎన్‌ఎంఆర్ కార్మికులను సీనియారిటీ ప్రకారం పర్మనెంట్ చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారసత్వ ఉద్యోగాలు కేటాయించాలని, ఖాళీగా ఉన్న మున్సిపల్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని, రాష్ట్రంలో 60వేల మంది మున్సిపల్ కార్మికులను పీఆర్‌సీ పరిధిలోకి తీసుకువచ్చి దాని ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత, ఇంక్రిమెంట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొద్దు సదానందం, ప్రకాశ్, రమేష్, రాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండి.మాషిక్

ఉత్సాహంగా మహిళా క్రీడోత్సవాలు


దుగ్గొండి: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్


ఖానాపురం: ఖోఖో ఆడుతున్న మహిళలు


నల్లబెల్లి: విజేతలతో ప్రజాప్రతినిధులు, అధికారులు

దుగ్గొండి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బుధవారం క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ తోకల నర్సింహారెడ్డి, బొమ్మగాని వెంకన్న, మేర్గు రాంబాబు, ముదరకోల కృష్ణ, ముత్యాల స్వామి, యాదగిరి సుధాకర్, మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు లలిత, రజిత, ఏపీఎం రాజుకుమార్ పాల్గొన్నారు.

క్రీడలు మహిళలకు ఆటవిడుపు

నెక్కొండ : వంటింటికే పరిమితమవుతన్న మహిళలకు మండలస్థాయి క్రీడలు ఆటవిడుపుగా ఉంటాయని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో క్రీడోత్సవాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పీఈటీలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మహిళల క్రీడలు

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో నిర్వహిస్తున్న క్రీడలు బుధవారం కొనసాగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, తాడుగుంజుడు వంటి పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆటలు ఆడుతున్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు నర్సంపేట డివిజన్ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు.

కబడ్డీ పోటీల్లో సత్తాచాటిన బుచ్చిరెడ్డిపల్లి

నల్లబెల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయి కబడ్డీ పోటీల్లో బుచ్చిరెడ్డిపల్లి మహిళా జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని విజేతగా నిలిచింది. ఖోఖో పోటీల్లో మూడుచెక్కలపల్లి టీం ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని విజేతగా నిలిచింది. బుధవారం మూడో రోజు కొనసాగిన క్రీడోత్సవాలు ఉత్సహంగా కొనసాగాయి. కబడ్డీ, ఖోఖో క్రీడోత్సవాల్లో గెలుపొందిన క్రీడాకారులను జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత అభినందించారు. కార్యక్రమంలో చెట్టుపల్లి మురళీధర్, బానోత్ సారంగపాణి, గందె శ్రీనివాస్ గుప్త, నానబోయిన రాజారాం, జన్ను జయరావు, ఎండీ నజీమా, ఊటుకూరి భాగ్యలక్ష్మి, కనుకం అనుష, సునీత, పీడీ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను కొనసాగించాలి


నర్సంపేట: నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట : ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధనలో అసువులు బాసిన మాదిగ ప్రజాయుద్ధ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని దళితరత్న, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీపీఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవి కోరారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం అమరుల చిత్ర పటాల వద్ద నివాళులర్పించారు. తడుగుల విజయ్, మునిగె యాకోబు, మాదాసి బాబు, గుండేటి వీరేశం, దామెర సుధాకర్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ


రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలోని అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్‌మాదిగ, రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్‌మాదిగ పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందికట్ల శ్రీనివాస్, గోలి సుధాకర్, చిన్నపెల్లి రమేష్, కందికట్ల హరిబాబు, చిర్ర ఎల్లయ్య, గట్టికల్లు శ్రీహరితో పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోవాలి



వర్ధన్నపేట : విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోవాలని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు భరత్ అన్నారు. వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆయన సొంత ఖర్చులతో నోట్‌బుక్స్ అందజేశారు. అనంతరం హెచ్‌ఎం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం భరత్‌ను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నర్సయ్య, రాజకుమారి, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.